# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME :113 EDITOR: CHERUKU UPENDAR, DATE : TUESDAY 29 AUGUST 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 113 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : మంగళవారం 29 ఆగస్టు 2023 పేజీలు : 4 వెల : 5/-


### సెప్టెంబర్ నుంచి

## స్కూళ్లలో ఫేసియల్ రికగ్నైజేషన్

కరీంనగర్ - ప్రభాత సూర్యుడు



ప్రభుత్వ పాఠశాలల్లో 'ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ ' విధానం అమల్లోకి రానుంది. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తి కావటంతో?. సెప్టెంబర్ నెల నుంచి ఈ విధానాన్ని అమలు చేసే దిశగా సర్కార్ అడుగులు వేస్తోంది.ఇక సర్కార్ పాఠశాలల్లో 'ఫేషియల్ రికగ్నిషన్

మిగతా 2లో...

### ఎన్టీఆర్‌కు మరో ....

# అరుదైన గౌరవం

## శకపురుషుడి పేరుతో రూ.100 నాణెం విడుదల



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావుకి జాతీయ గుర్తింపు దక్కింది స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ముద్రించిన 100 రూపాయల స్మారక నాణెంను సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, టీడీపీ అదినేత చంద్రబాబు, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధరేశ్వరి, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ కుటుంబీకులు, సినీ, రాజకీయ రంగ ప్రముఖులు, ఎంపీలు హాజరయ్యారు.నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా మరో అదురైె దృశ్యం

మిగతా 2లో...

### 51 వేల మందికి

## అపాయింట్ మెంట్ లెటర్స్



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి బాటలో పయనిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దీని వల్ల యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని సోమవారం మోదీ రోజ్‌గార్ మేళాలో ఉపాధి పొందిన వారికి నియామక పత్రాలు ఇచ్చిన సందర్భంగా మాట్లాడుతూ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన 51వేలకు పైగా అపాయింట్‌మెంట్ లెటర్స్ యువతకు పంపిణీ చేశారు. వీరిలో ఎక్కువ మంది భద్రతా దళాలకు చెందిన వారు ఉన్నారు. రోజ్‌గార్ మేళా ద్వారా నియమితులైన

మిగతా 2లో...

### అమిత్‌షాకు

## రియాల్టీ రిపోర్ట్



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణలో ఎలాగైనా పాగా వేయాలని ఆలోచిస్తున్న భారతీయ జనతా పార్టీ.. వ్యూహాలకు పదునుపెట్టి దూసుకెళ్తోంది. అసలు గ్రౌండ్ లెవల్లో ప్రజల నాడి ఎలా ఉంది..? ప్లాన్ వర్కవుట్ అవుతుందా..? లేదా..? ఈ క్రమంలో ఎలాంటి లోపాలున్నాయి. నియోజకవర్గాల్లో పల్స్.. రాష్ట్ర కమిటీ పనితీరు ఎలా ఉంది..? ఎలాంటి మార్పులు చేస్తే బాగుంటుంది.. ఎవరు ఎలాంటి వారు.. ఇదంతా గ్రౌండ్ లెవల్ రిపోర్ట్.. కానీ ఇదే కావాల్సింది.. అందుకే రహస్యంగా.. అదంతా

మిగతా 2లో...

### కేసీఆర్ విజయానికి...

## పంచాయితీల్లో ఏకగ్రీవ తీర్మానాలు

నిజామాబాద్- ప్రభాత సూర్యుడు



తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఇటీవల బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన సమయంలో సీఎం కేసీఆర్ తాను గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నియోజకవర్గం నుంచి కూడా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో అక్కడ రాజకీయ వేడి రాజుకుంది. బీఆర్ఎస్‌ను బలపరిచేందుకు ఆ పార్టీ నేతలు రంగంలోకి దిగారు. కేసీఆర్ గెలుపు చారిత్రాత్మకంగా ఉండేలా ప్రణాళికలు వేస్తున్నారు. అందులో భాగంగా ఏకంగా పంచాయతీలకు పంచాయతీలే ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓట్లన్నీ సీఎం కేసీఆర్‌కే వేస్తామని కామారెడ్డి జిల్లాలో 9 పంచాయతీల్లో నేతలు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ రెండు చోట్ల నుంచి పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం గజ్వేల్ నియోజకవర్గం

మిగతా 3లో...

### మైనంపల్లి...

## యూ టర్న్



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

వారం రోజుల పాటు మల్కాజిగిరి నియోజకవర్గంలో పర్యటించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత తదుపరి కార్యాచరణ ప్రకటిస్తానని బీఆర్ఎస్ నేత మైనంపల్లి హన్మంతరావు ప్రకటించారు. మేడ్చల్ జిల్లా దూలపల్లిలోని

మిగతా 2లో...

## క్రమశిక్షణ..అంకితభావంతో పని చేయండి

### 8వ జాతీయ రోజ్ గార్ మేళా లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



హాకింపేట్ నీసా అంతరిక్ష ఆడిటోరియంలో జరిగిన 8వ "రోజ్ గార్ మేళా" లో కేంద్రమంత్రి తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసారు. సీఐఎస్ఎఫ్, సీఆర్పిపిఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎకస్బీ గాల్లో మొత్తం 4శాఖల్లో ఉద్యోగాలు పొందిన 323 మంది అభ్యర్థులకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అపాయింట్మెంట్ లెటర్స్ అందించారు. మంత్రి

మిగతా 3లో...

### ఆసియా కప్‌కు

## అంతా సిద్ధం

ముంబై- ప్రభాత సూర్యుడు




క్రికెట్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. మరో రెండు రోజుల్లో ఆసియా కప్ 2023 ప్రారంభం కానుంది. ఆగష్టు 30వ తేదీన ఆరంభ పోరులో ఆతిధ్య పాకిస్తాన్ జట్టుతో నేపాల్ తలపడనుంది. ఇక ఈ టోర్నమెంట్‌కు హైలైట్‌గా మారిన భారత్, పాకిస్తాన్ హై-వోల్టేజ్ మ్యాచ్ సెప్టెంబర్ 2వ తేదీన జరగనుంది. ఈ మ్యాచ్ కోసం టీమిండియా ఫ్యాన్స్ కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఆసియా కప్ కోసం టీమిండియా జట్టు ఇప్పటికే బెంగళూరు క్యాంప్‌లో కఠోరంగా ప్రాక్టీస్ చేస్తోంది. ఇవన్నీ పక్కనపెడితే.. ఈ మెగా టోర్నీలో టీమిండియా తన మ్యాచ్‌లు.. శ్రీలంక పిచ్‌లపై ఆడనుంది. అక్కడి పిచ్‌లు స్లో మాత్రమే కాదు.. స్పిన్నర్లకు కూడా అనుకూలిస్తాయి. ఈ క్రమంలోనే ఆ పిచ్‌లపై కొందరు

మిగతా 2లో...

## ఇల్లందు కోసం 35 మంది దరఖాస్తులు

ఖమ్మం- ప్రభాత సూర్యుడు




కాంగ్రెస్ పార్టీ టికెట్ల కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటికే పరిశీలన ప్రక్రియ మొదలైంది. ఒక్కో నియోజకవర్గం నుంచి ముగ్గురికి పైగానే ఆశావాహులు ఉన్నారు. ఇక ఇల్లందు సీటు కోస ఏకంగా 30 మందికిపైగా దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైంది. నోటిఫికేషన్ రాకముందే అభ్యర్థుల జాబితాపై ప్రధాన పార్టీలు దృష్టిపెట్టాయి. ఇక అధికార బీఆర్ఎస్ ఏకంగా 115 మంది అభ్యర్థులను ప్రకటించి... ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు గట్టి సవాల్ విసిరింది. రేపోమాపో మిగతా 4 సీట్లను ప్రకటించేందుకు సిద్ధమవుతోంది. మరోవైపు

మిగతా 3లో...

### హిమాచల్‌లో

## భారీ వరదలు




సిమ్లా- ప్రభాత సూర్యుడు

హిమాచల్ ప్రదేశ్ పై వరుణుడు పగపట్టినట్లుగా కనిపిస్తోంది. గంటలు కాదు, రోజులు కాదు, వారాల తరబడి భారీ వర్షాలతో ఆ రాష్ట్రంపై విశ్వరూపం చూపిస్తున్నాడు. భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగిపడడం వంటి ప్రకృతి ప్రకోపాల ధాటికి కులు సహా అనేక ప్రాంతాల్లో భవనాలు కుప్పకూలుతున్నాయి. జూలై నెలలో సంభవించిన

మిగతా 2లో...

## సెప్టెంబర్ నుంచి
# స్కూళ్లలో ఫేసియల్ రికగ్నైజేషన్

(మొదటిపేజీ తరువాయి)

అటెండెన్స్' విధానం అమల్లోకి రానుంది. ఈ విధానంపై ఇప్పటికే సర్కార్ కసరత్తు ప్రారంభించిన సంగతి తెలిసిందే. కీలమైన సాఫ్ట్ వేర్ టెండర్ల ప్రక్రియ పూర్తి కావటంతో... పాఠశాలల్లో ఈ విధానం అమలుపై సర్కార్ ఫోకస్ పెట్టింది. రాష్ట్రంలోని అన్ని సర్కార్ పాఠశాలల్లో సెప్టెంబర్ మాసం నుంచి ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ ను ప్రారంభించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ విధానం అమల్లోకి వస్తే విద్యార్థులు, టీచర్లతో పాటు ఇతర సిబ్బంది కూడా దీని ద్వారనే హాజరును నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. గుజరాత్, ఢిల్లీ, నాగాలాండ్, ఆంధ్రప్రదేశ్ తో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో ఫేషియల్ రికగ్నిషన్ విధానం ఇప్పటికే అమలవుతున్నది. ఇదే క్రమంలో తెలంగాణ సర్కార్ కూడా ఆ దిశగా ఆలోచన చేసింది. పలు పాఠశాలలను ఎంచుకొని పైలెట్ ప్రాజెక్ట్ ను కూడా అమలు చేసింది. ఫలితాలు ఆశాజనకంగా ఉన్నందున రాష్ట్రమంతటా అమలు చేయాలనే నిర్ణయానికి వచ్చింది. ఆ తర్వాత టెండర్లను కూడా పిలిచింది. మరోవైపు ఇప్పటికే టీచర్లకు ట్యాబ్‌ల పంపిణీ పూర్తయింది. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్‌ను ట్యాబ్‌లలో నిక్షిప్తం చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తికాగానే... ముఖ ఆధారిత హాజరు విధానం అమలుచేయాలని అధికారులు భావిస్తున్నారు. ఇది పూర్తిగా ఏఐ ఆధారంగా పనిచేస్తుంది. స్మార్ట్‌ఫోన్/ ట్యాబ్‌లలో యాప్‌ను ఇన్‌స్టాల్ చేసి? కెమెరా ఆధారంగా స్కాన్ చేయగానే ముఖాలను గుర్తించి దానికదే హాజరు నమోదు చేస్తుంది. వెయ్యిలోపు విద్యార్థులున్న బడికి ఒకటి, వెయ్యి మంది కంటే అధికంగా ఉన్న స్కూళ్లకు రెండు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ ట్యాబ్‌లలో ఫేషియల్ రికగ్నిషన్ యాప్‌ను నిక్షిప్తం చేసి, వీటి ఆధారంగా హాజరును నమోదుచేస్తారు. ప్రధానంగా ట్యాబ్ లలో విద్యార్థులు, టీచర్ల యాప్‌లో లోడ్‌చేస్తారు. ఫలితంగా క్లాస్ టీచర్ స్మార్ట్‌ఫోన్/ ట్యాబ్ కెమెరాను తెరిచి మొత్తాన్ని స్కాన్ చేయగానే ఎఫ్ఆర్ఎస్ అప్లికేషన్, కాగ్నిటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించి, డాటాబేస్‌లో ఉన్న చిత్రాలో పోల్చుకుంటుంది. ఆయా ముఖాల ఆధారంగా క్లాసుకు ఎంత మంది హాజరయ్యారనే దానిపై లెక్క తేలుస్తుంది. తక్కువ హాజరుశాతం ఉంటే అలర్ట్ కూడా జారీ చేసే విధానం ఇందులో ఉంటుంది. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతేడాది నుంచి ఈ విధానం అమలు చేస్తున్నప్పటికీ అనేక ఇబ్బందులు తలెత్తాయి. కీలకమైన అన్ని శాఖల్లో ఈ తరహా విధానం అమల్లోకి రావటంతో... సర్వర్ ఇబ్బందులు వచ్చాయి. సాంకేతికపరంగా తలెత్తిన సమస్యలను అధిగమిస్తూ వచ్చింది ఏపీ సర్కార్.

# అమిత్‌షాకు రియాల్టీ రిపోర్ట్

(మొదటిపేజీ తరువాయి)

బయటకు కనిపించడకుండా లోపలే మేనేజ్ చేశారు. వారం రోజులుగా వాళ్లంతా తెలంగాణలోని నియోజకవర్గాల్లో తిరిగారు.. బీజేపీకి పబ్లిక్‌లో రూట్ లెవెల్లో ఎలా ఉందో ఇన్ఫర్మేషన్ సేకరించారు. పార్టీకి ప్లస్సులు.. మైనస్సులు ఏంటో ఇవాళ అమిత్ షాకు రిపోర్ట్ ఇచ్చారు. వాళ్ల ఫీడ్ బ్యాక్ మొత్తం అమిత్ షాకు అందజేశారు. దీని ప్రకారమే.. అధిష్టానం.. మరో ప్లాన్ బీని కూడా సిద్ధం చేయనుదని తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల టైమ్? దగ్గర పడుతుండడంతో ఈసారి ఎలాగైనా తెలంగాణలో జెండా ఎగరేయాలని వ్యూహాలు రచిస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 119 నియోజకవర్గాలకు ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యేలను బీజేపీ హైకమాండ్ పంపించింది. ఉత్తరప్రదేశ్, అస్సాం, మహారాష్ట్ర, కర్నాటక, పుదుచ్చేరి, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన 119 మంది ఎమ్మెల్యేలు వారం కిందటే తెలంగాణలో దిగారు.. వాళ్లంతా వారం రోజుల పాటు ఆయా నియోజకవర్గాల్లోనే ఉన్నారు.. వీళ్ల పనేంటంటే.. పార్టీ లోకల్ లీడర్లు, మండల, బూత్ స్థాయి కార్యకర్తలను కలిసి మాట్లాడతారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఎలా అమలవుతున్నాయి? పార్టీ బలోపేతం, బూత్ కమిటీల పనితీరు, వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు ఉన్న అవకాశాలు, టికెట్ ఎవరికి ఇస్తే బాగుంటుంది? తదితర విషయాలపై హైకమాండ్?కు నివేదిక అందజేస్తారు. ఆ నివేదికల ఆధారంగానే హైకమాండ్ రాష్ట్రంలో ఎన్నికల వ్యూహాలను రచించనుంది. అయితే.. తెలంగాణలోని ఏ మూలకెళ్లినా.. పబ్లిక్.. బండి సంజయ్ మేటరే గుర్తు చేశారట.. బండిని తప్పించడంపై నెగటివ్ రిపోర్ట్ వచ్చినట్లు సమాచారం. మరో మెయిన్ పాయింట్ ఏంటంటే.. కవిత విషయంలో కేంద్ర పెద్దలు వ్యవహరించిన తీరుపైనా పబ్లిక్ మండిపడుతున్నారట.. ఈ రెండు తెలంగాణ బీజేపీకి పెద్ద మైనస్ పాయింట్లుగా.. ఎమ్మెల్యేలతో జనం చెబుతున్నారట.. ఈ విషయాలే అమిత్ షా చెవిలో పడేయాలని.. వాళ్లంతా తహతహలాడుతున్నారని టాక్.. మరి ఈ రిపోర్ట్‌పై ఢిల్లీ పెద్దలు ఎలా స్పందిస్తారో.. ఏమో.. గానీ.. బీజేపీ ఎమ్మెల్యే రిపోర్ట్ మాత్రం హాట్ టాపిక్ గా మారింది..

# ఆసియా కప్‌కు అంతా సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

టీమిండియా బ్యాటర్ల గత రికార్డులు చెత్తగా ఉన్నాయి. వాళ్లు మరోసారి ఫ్లాప్ అయ్యే అవకాశాలు లేకపోలేదు. ఈ టీమిండియా ఓపెనర్ బలహీనతలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నాయి. టర్నింగ్, పేస్‌కు అనుకూలించే పిచ్‌లపై గిల్‌కు చెత్త రికార్డు ఉంది. వెస్టిండీస్ పర్యటనలో అది కొట్టొచ్చినట్టు కనిపించింది. ముఖ్యంగా లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్లకు తన వికెట్ సమర్పించుకుంటున్నాడు గిల్. సాధారణంగా గిల్ ఫ్లాట్ పిచ్‌లపై చెలరేగి ఆడతాడు. ఇక ఆసియా కప్‌లో.. అదీనూ శ్రీలంకలో ఫ్లాట్ పిచ్‌లు లభించడం చాలా కష్టం. ఈ టీమిండియా ఆల్‌రౌండర్ ప్రస్తుతం పేలవ ఫామ్ కొనసాగిస్తున్నాడు. బంతితో అడపాదడపా రాణిస్తున్నా.. బ్యాట్‌తో పెద్దగా ప్రభావం చూపించలేకపోతున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన టీ20ల్లో ఇది స్పష్టంగా కనిపిస్తోంది. స్లో పిచ్‌లపై హార్దిక్ పెద్దగా పరుగులు చేయలేకపోతున్నాడు. శ్రీలంకలో అన్నీ స్లో-పిచ్‌లు ఉండే అవకాశం ఉండటంతో.. హార్దిక్ ఫెయిల్ అయ్యే ఛాన్స్ ఉంది. ఈ ఇద్దరు ప్లేయర్స్.. ప్రస్తుతం గాయం నుంచి కోలుకున్నారు. పూర్తిగా ఫిట్‌నెస్ సాధించినప్పటికీ.. ఎలాంటి ప్రాక్టిస్ మ్యాచ్ ఆడకుండానే ఆసియా కప్‌లో ఆడనున్నారు. ఈ ఇద్దరూ ప్రధాన ఆటగాళ్లు కావడంతో.. ఎలా రాణిస్తారన్నది ఇప్పుడు అందరిలోనూ మెదులుతున్న ప్రశ్న. వన్డే ఫార్మాట్‌లో ఈ ఆటగాడు ఇప్పటికీ సరైన ప్రదర్శన ఇవ్వలేదు. పేలవ ఫామ్ కొనసాగిస్తున్నాడు. మరి ఆసియా కప్‌లో ఎలా ఆడతాడో చూడాలి. రోహిత్, కోహ్లీ.. మినహా మిగిలిన ప్లేయర్స్‌లో యెవరు ఎప్పుడు ఎలా ఆడతారో చెప్పడానికి కూడా కష్టమే. ఇక హైదరాబాద్ ప్లేయర్ తిలక్ వర్మకు తుది జట్టులో చోటు దొరకడం తక్కువే.

# ఎన్టీఆర్‌కు మరో అరుదైన గౌరవం

(మొదటిపేజీ తరువాయి)

సాక్షాత్కారమైంది. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఎన్టీఆర్ ముఖ చిత్రం ఉన్న వంద రూపాయల నాణేన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ కుటుంబ సభ్యులందరూ హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఆహ్వానం మేరకు నందమూరి కుటుంబ సభ్యులంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్టీఆర్‌తో పరిచయం ఉన్న పలువురు ప్రముఖులు సైతం కార్యక్రమానికి హాజరయ్యారు. షూటింగ్‌లో బిజీగా ఉన్నందున జూనియర్ ఎన్టీఆర్, పాదయాత్రలో ఉన్నందున లోకేష్ హాజరుకాలేదు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ కుమార్తె, ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ పురంధేశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. సినీ రంగంతో పాటు రాజకీయ రంగంలోనూ ఎన్‌టీఆర్ విశేష సేవలందించారని అన్నారు. పీలోని రాజకీయాలనే కాకుండా దేశ రాజకీయాలపైనా ఆయన ప్రభావం చూపించారని వెల్లడించారు."సినీ రంగంతో పాటు రాజకీయ రంగంలోనూ ఎన్‌టీఆర్ విశేష సేవలందించారు. ఏపీలోని రాజకీయాలనే కాకుండా దేశ రాజకీయాలపైనా ఆయన ప్రభావం చూపించారు. రాముడు, కృష్ణుడు, శివుడు, దుర్యోధనుడు..ఇలా అన్ని పాత్రల్లోనూ నటించి వైవిధ్యాన్ని చూపించారు. సినిమా సమాజాన్ని ఎలా ప్రభావితం చూపుతుందో నిరూపించారు" రాముడిగానే కాకుండా రావణుడిగా, దుర్యోధనుడిగానూ ఎన్‌టీఆర్ అందరినీ మెప్పించారని కొనియాడారు పురంధేశ్వరి. ఆయన తరతరాలకూ హీరో అని అన్నారు. "ఎన్‌టీఆర్ కేవలం కొంత మందికే హీరో కాదని, తరతరాలకు హీరో. శతజయంతి సందర్భంగా ఆయనను ఇలా స్మరించుకోడం గొప్ప విషయం. ఇప్పటికీ సోషల్ మీడియాలో ఆయనకు మంచి ఫాలోయింగ్ ఉంది. ఆయన స్మారకంగా రూ.100 నాణెం విడుదల చేయడం చాలా ఉద్వేగమైన క్షణం"– పురంధేశ్వరి, ఏపీ బీజేపీ ప్రెసిడెంట్, ఎన్‌టీఆర్ కూతురు రూ.100 నాణెం విడుదల చేసిన తరవాత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎన్‌టీఆర్ సేవల్ని ప్రశంసించారు. ఆయన పేరిట ఇలా ఓ నాణెం విడుదల చేయాలన్న ఆలోచన చాలా గొప్పదని అన్నారు.

"ఎన్‌టీఆర్ పేరిట రూ.100 నాణెం విడుదల చేయాలన్న కేంద్ర ఆర్థిక శాఖ ప్రతిపాదించడం గొప్ప విషయం. పురంధేశ్వరి ఈ ప్రక్రియలో ముందు నుంచి అన్నీ దగ్గరుండి చూసుకున్నారు. తెలుగు సినిమా ద్వారా దేశ సంస్కృతిని చాటి చెప్పారు. రామాయణ, మహాభారతాలకు ఆయన నటనతో జీవం పోశారు. రాముడు, కృష్ణుడి చరిత్రని అందరికీ చాటి చెప్పారు. ఆయననే రాముడు అనుకునే స్థాయిలో నటించారు"ద్రౌపది ముర్ము, రాష్ట్రపతి కృష్ణా జిల్లా నిమ్మకూరులో 1923 మే 28న జన్మించిన ఎన్టీఆర్.. స్వయంకృషితో సినీ రాజకీయ రంగాల్లోకి వచ్చి.. తన ప్రత్యేక ముద్రను వేసుకున్నారు. సినిమా ఇండస్ట్రీలో అత్యున్నత స్థానాన్ని చేరుకుని..ఆ తరువాత తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో తెలుగు దేశం పార్టీని స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చారు. ఎన్టీఆర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ నాణేన్ని విడుదల చేసింది. రూ.100 నాణెం 44 మిమీ వ్యాసం కలిగి ఉంది. 50 శాతం వెండి, 40 శాతం రాగి, 5 శాతం నికెల్, 5 శాతం జింక్‌తో రూపొందించబడింది. దీన్ని ఏదైనా బ్యాంకులో లేదా రిజర్వ్ బ్యాంక్ కౌంటర్లో కొనుగోలు చేయవచ్చు. ఒక్కో నాణెం ధర రూ. 4,160 ఉంటుంది. నాణెంతో పాటు, తెలుగు ప్రైడ్‌గా పేరొందిన ఎన్టీఆర్ చరిత్రాత్మక జీవిత ప్రయాణాన్ని వివరించే నాలుగు పేజీల పుస్తకాన్ని కూడా కొనుగోలుదారులకు అందించనున్నారు. నాణేనికి ఒకవైపు మూడు సింహాలు, అశోకచక్రం ఉండగా, మరో వైపు హిందీలో హిందీలో 'నందమూరి తారక రామారావు శతజయంతి' అని చెక్కబడిన ఎన్టీఆర్ చిత్రం ఉంది. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను సూచించేందుకు నాణెం 1923-2023 సంవత్సరాలతో గుర్తించబడింది. ఈ నాణాన్ని హైదరాబాదులోని మింట్ కాంపౌండ్‌లోనే ముద్రించబడటం విశేషం. అయితే 100 రూపాయల నాణెం మీద ముద్రించిన ఎన్టీఆర్ బొమ్మలను ఆయన కుటుంబ సభ్యులకే స్వయంగా సెలెక్ట్ చేసుకునే అవకాశం కల్పించారు. ఔఖీ రూపంతో నాణెం ముద్రించడం పట్ల నందమూరి ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ నాణేన్ని ముద్రించింది. . ఈ నాణేనికి ఓ వైపు మూడు సింహాలతో పాటు అశోక చక్రం ఉండగా మరోవైపు ఎన్టీఆర్ చిత్రం, ఆ చిత్రం కింద నందమూరి తారక రామారావు శతజయంతి అని హిందీ భాషలో ముద్రించారు. ఆయన శతజయంతి ఈ ఏడాదితో ముగిసింది. కనుక 1923- 2023 అని ముద్రితమై ఉంటుందికార్యక్రమానికి తారక్ దూరంనందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా కేంద్రం 100 రూపాయల స్మారక నాణాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నాణాన్ని విడుదల చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాను ప్రత్యేకంగా ఆహ్వానించారు. టీడీపీ అధినేత చంద్రబాబుతోపాటుగా నందమూరి కుటుంబ సభ్యులు, ఎన్టీఆర్ సన్నిహితులు, దాదాపు 200 మంది అతిథులు హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ రెండో భార్య లక్ష్మీపార్వతికి ఆహ్వానం అందలేదని సమాచారం. ఇప్పటికే రాష్ట్రపతి భవన్‌కు చంద్రబాబు, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, ఎన్టీఆర్ కూతురు పురందేశ్వరితో పాటుగా ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు సినీ రాజకీయ రంగ ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరవుతారని భావించిన జూనియర్ ఎన్టీఆర్ హాజరు కాలేదు. ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో భాగంగా హైదరాబాదులో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్యక్రమానికి జూనియర్ ఎన్టీఆర్‌ను ఆహ్వానించారు కానీ, ఆయన హాజరు కాలేదు. కార్యక్రమంలో తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ పాల్గొన్నారు. అంతకుముందు విజయవాడలో నిర్వహించిన ఇదే తరహా కార్యక్రమంలో తారక్‌ను ఆహ్వానించకపోవడంపై అభిమానులు ఆందోళన చేశారు. ఇప్పుడు ఢిల్లీలో జరుగుతున్న కార్యక్రమంలో దేవర షూటింగ్ కారణంగానే హాజరు కాలేదని చెప్తున్నారు. 2009 ఎన్నికల్లో జూనియర్ ఎన్టీఆర్ టీడీపీ కోసం ప్రచారం చేశారు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తారక్‌కు పార్టీలో ప్రాధాన్యత తగ్గింది. ఇప్పుడు పవన్ కళ్యాణ్‌తో పొత్తు ద్వారా తిరిగి అధికారంలోకి రావాలని టీడీపీ ప్రయత్నాలు చేస్తోంది. ఇదే సమయంలో లోకేష్ పాదయాత్ర చంద్రబాబు సభల్లోను తారక్ అభిమానులు ఫ్లెక్సీలు, జెండాలు ప్రదర్శిస్తున్నారు. ఫ్యూచర్ సీఎం అంటూ నినాదాలు చేస్తున్నారు. ఎన్టీఆర్ నాణెం ఆవిష్కరణ కార్యక్రమానికి తారక్ హాజరు కాకపోవటం వెనుక సినిమా షూటింగ్ మాత్రమే కారణమా, లేక కొంతకాలంగా చోటుచేసుకుంటున్న పరిణామాలే అసలు కారణమా అనే చర్చ ఇప్పుడు సినీ, పొలిటికల్ సర్కిల్స్‌లో జరుగుతోంది. తాతపై ఎంతో అభిమానం ఉన్న తారక్.. శతజయంతి సందర్భంగా నిర్వహించిన, నిర్వహిస్తున్న కార్యక్రమాలకు దూరంగా ఉండడం చాలా మందికి నచ్చడం లేదు.

## 51 వేల మందికి
# అపాయింట్ మెంట్ లెటర్స్

(మొదటిపేజీ తరువాయి)

వారికి మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియామకపత్రాలు అందించారు. వీరిని మోదీ అమృత్ రక్షకులుగా పేర్కొన్నారు. మన దేశ యువతకు కొత్త మార్గాలను అందజేయడం కోసం పారామిలిటరీ బలగాల నియామక ప్రక్రియలో అనేక మార్పులు చేశామని, ఈ దశాబ్దంలో భారతదేశం ప్రపంచంలో మొదటి మూడు ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా మారు తుందని అన్నారు. నేను హామీ ఇస్తే, నేను పూర్తి బాధ్యత వహిస్తానని మోదీ ఈ సందర్భంగా స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ఆటో మొబైల్, ఫార్మా, టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలు శర వేగంగా అభివృద్ధి చెందు తాయని అన్నారు. ఈ రంగాల్లో యువతకు అధికంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. 2030 నాటికి కేవలం పర్యాటక రంగం మాత్రమే ఆర్థిక వ్యవస్థకు రూ.20 లక్షల కోట్లు కంట్రిబ్యూట్ చేస్తుందని వెల్లడించారు. దాదాపు 13 నుంచి 14 కోట్ల దాకా కొత్త ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. ఆహారం నుంచి ఫార్మాస్యూటికల్స్ వరకు, అంతరిక్షం నుంచి స్టార్టప్‌ల వరకు అన్ని రంగాలు వృద్ధి చెందితేనే భారత ఆర్థక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని మోదీ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం రూ.4 లక్షల కోట్ల విలువైన ఫార్మా రంగం 2030 నాటికి రూ.10 లక్షల కోట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు ఆయన ఫార్మా పరిశ్రమను ఉదాహరణగా చూపించి వెల్లడించారు. దీని ప్రకారం, దశాబ్ద కాలంలో ఫార్మా పరిశ్రమకు యువత అవసరం ఎంతో ఉందని, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఆటోమొబైల్ రంగం కూడా వేగంగా వృద్ధి చెందుతుందని దానిని కూడా ముందుకు తీసుకెళ్లేందుకు యువ శక్తి అవసరం చాలా ఉందని మోదీ పేర్కొన్నారు.

ఈ రంగంలోనూ అపారమైన ఉపాధి అవకాశాలున్నాయని అన్నారు. ఉత్తరప్రదేశ్‌ను ఉదాహరణగా చూపిస్తూ, రాష్ట్రంలో సుపరిపాలన కారణంగా చట్టబద్ధమైన పాలనను స్థాపించడానికి దారి తీసిందని, ఇది చాలా పెట్టుబడులను తీసుకు వచ్చిందని మోదీ వెల్లడించారు. రాష్ట్రంలో భద్రతాయుతమైన వాతావరణం ఉంటేనే చట్టబద్ధమైన పాలనను అమలు చేయ డం, అభివృద్ధిని వేగవంతం చేయడం సాధ్యమ వుతుందని అన్నారు. ఇది ప్రజల్లో విశ్వాసాన్ని నింపుతుందని, పెట్టుబడులను కూడా తీసుకువస్తుందని అన్నారు. నేరాల రేటు పెరుగుతున్న రాష్ట్రాల్లో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు తగ్గిపోతు న్నాయని మోదీ స్పష్టం చేశారు. అనంతరం మోదీ జన్‌ధన్ యోజన గురించి ప్రస్తావించారు. తొమ్మిదేళ్ల క్రితం ఈ రోజున జన్‌ధన్ యోజన ప్రారంభించినట్లు చెప్పారు. ఈ పథకం ఆర్థిక ప్రయోజనాలతో పాటు ఉద్యోగ కల్పనలో కీలక పాత్రం పోషించిందని ప్రధాన మంత్రి వెల్లడించారు.

# హిమాచల్‌లో భారీ వరదలు

(మొదటిపేజీ తరువాయి)

భారీ వరద ఘటనను మరవకముందే మరోసారి ఆ రాష్ట్రాన్ని వర్షాలు ముంచెత్తు తున్నాయి. ఇప్పటి వరకు రాష్ట్రంలో కోట్ల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలను కోల్పోయారు. 113 చోట్ల కొండ చరియలు విరిగి పడ్డాయి. అటు మండి జిల్లాలోని క్లౌడ్‌బర్స్ట్ కారణంగా చిక్కుకు పోయిన 51 మందిని ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రక్షించాయి. భారీ వర్షాలకు విద్యుత్ లైన్లు దెబ్బ తినడంతో చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. కొండ చరియలు విరిగి పడి కులు-మండి హైవే పై వందలాది మంది నిలిచి పోయారు. హైవే పై చిక్కుకున్న వారిని హోటళు ,, రెస్టారెంట్లు, నివాస సముదాయాల్లో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాలకు తరలించారు. ఆగస్ట్ 29 వరకూ రాష్ట్రంలో వర్షాలు కొనసాగుతా యని వాతావరణ శాఖ పేర్కొనడంతో అధికా రులు అంతా అప్రమత్తమయ్యారు. వర్షాల నేపథ్యంలో పాఠశాలలు, విద్యాసంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఇంకా కొండ చరియలు విరిగి పడే ప్రమాదం ఉండటంతో 729 రహదారులను మూసివేశారు.

## మైనంపల్లి...
# యూ టర్న్

(మొదటిపేజీ తరువాయి)

ఆయన నివాసానికి ఇవాళ పెద్దఎత్తున భారాస కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయన భవిష్యత్ కార్యా చరణపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో తన కుమారుడు రోహిత్‌కు మెదక్ అసెంబ్లీ టికెట్‌ను నిరాకరించడంతో అనుసరించాల్సిన వ్యూహాలపై అనుచరులతో మైనంపల్లి చర్చించారుఅనుచరులతో సమావేశం తర్వాత మైనంపల్లి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. జీవితంలో స్థిరపడటం అంటూ ఉండదు. చనిపోయిన తర్వాతే జీవితంలో స్థిరపడినట్లు. టిడిపి మెదక్ జిల్లా అధ్యక్షుడిగా 8 ఏళ్లు పనిచేశా. ఆ తర్వాత భారాసలో ఉన్నా. ఏ పార్టీలో ఉన్నా.. వెన్నుపోటు పొడిచే అలవాటు నాకు లేదు. ప్రాణం పోయే వరకు మాటపైనే ఉంటా. మెదక్ ప్రజలు నాకు రాజకీయ ప్రాణభిక్ష పెట్టారు. నేనూ ఎప్పుడూ కాంగ్రెస్, భారాస, భాజపాను తిట్టలేదని స్పష్టం చేశారు. అంతా కలిస్తేనే తెలంగాణ సాకారమైంది. భారాసను ఏమీ అనలేదు.. పార్టీ కూడా నన్ను ఏమీ అనలేదు. మల్కాజిగిరిలో వారం రోజులపాటు అనుచరులందరినీ కలుస్తాను. కార్యకర్తలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటానని తెలిపారుతిరుమలలో తాను చేసిన వ్యాఖ్యల తర్వాత బీఆర్ఎస్ పెద్ద నేత తనతో మాట్లాడారని మైనంపల్లి ప్రకటించారు. మీడియాకు ఎక్కవద్దని సూచించారని వెల్లడించారు. ఆ పెద్ద నేత ఎవరు అన్నది ఆయన చెప్పలేదు కానీ.. కేసీఆర్ అయి ఉంటారని భావిస్తున్నారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తర్వాత ఆయనపై చర్యలు తీసుకునేందుకు బీఆర్ఎస్ హైకమాండ్ సిద్ధమయింది. మైనంపల్లికి కాకపోతే ఎవరికి టిక్కెట్ ఇవ్వాలన్నదానిపైనా కసరత్తు చేశారు. అయితే హఠాత్తుగా ఆయన కూడా సైలెంట్ అయ్యారు. బీఆర్ఎస్ హైకమాండ్ కూడా చర్యల విషయంలో సైలెంట్ అయిపోయింది. ఈ కారణంగానే ఆయనపై చర్యలు తీసుకోవడం లేదన్న ప్రచారం జరుగుతోంది. కుమారుడే తనకు ముఖ్యమని.. గతంలో వ్యాఖ్యానించిన మైనంపల్లి తాజాగా కొద్దిగా స్వరం తగ్గించారు. అయితే నా కొడుకుకు 25 ఏళ్లు.. ఇంకా భవిష్యత్ ఉంది. భారత్‌లో పోటీతత్వం ఉంది.. నా కొడుకు నా కంటే ఎక్కువ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. మెదక్‌లో నా కుమారుడు తిరిగి ప్రజాభిప్రాయం కోరతాడు అని ప్రకటించారు. అంటే కుమారుడి టిక్కెట్ పై వెనక్కి తగ్గినట్లేనని భావిస్తున్నారు. తాను మల్కాజిగిరిలో.. తన కుమారుడు మెదక్ లో పర్యటించిన తర్వాత వారం తర్వాత మీడియాను పిలిచి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని మైనంపల్లి వెల్లడించారు.

## సంపాదకీయం

# ఇస్రో గఘన అడుగులు

రాబోయే రోజుల్లో అంగారకుడితో పాటు శుక్రుడిపై కూడా పరిశోధనలు దిశగా ఇస్రో అడుగులు వేస్తోంది. అయితే ఇందుకు మరింత పెట్టుబడుల కోసం ప్రయత్నాలు సాగుతున్నాయి. స్పేస్ సెక్టార్‌లో విస్తరించి.. భారత్‌ను ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్లాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే చంద్రుడికి సంబంధించి రోవర్ పంపే మరిన్ని చిత్రాల కోసం ఇస్రో బృందం ఆసక్తితో ఎదురుచూస్తోంది. ప్రస్తుతం చందమామపై శాస్త్రీయ అధ్యయనం, పరిశోధనలపై ఎక్కువ దృష్టి పెడుతున్నామన్నామని తెలిపారు. అంతరిక్షంలో విస్తరించి దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళ్లడమే ఇస్రో లక్ష్యమని పేర్కొన్నారు. ఇస్రో ప్రధానమంత్రి దార్శనికతను అమలు చేయగలుగుతోంది. స్పేస్ సెక్టార్‌లో విస్తరించి.. భారత్‌ను ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్లాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. అలాగే చంద్రుడికి సంబంధించి రోవర్ పంపే మరిన్ని చిత్రాల కోసం ఇస్రో బృందం ఆసక్తితో ఎదురుచూస్తోందన్నారు. ప్రస్తుతం చందమామపై శాస్త్రీయ అధ్యయనం, పరిశోధనలపై ఎక్కువ దృష్టి పెడుతున్నామన్నామని తెలిపారు. అయితే ఈ సందర్భంగా ఆదిత్య ఎల్-1 మిషన్‌పై కూడా ఆయన స్పందించారు. దీన్ని సెప్టెంబర్ మొదటి వారంలో ప్రయోగించే అవకాశం ఉందని తెలిపారు. అయితే, ఈ ఆదిత్య ఎల్-1 లాంచ్‌కు సంబంధించి చివరి తేదీని ఒకటి, రెండు రోజుల్లోనే ప్రకటించనున్నామని చెప్పారు. ఆదిత్య ఎల్-1 మిషన్‌ను నింగిలోకి పంపిన తర్వాత.. లాగ్రాంజ్ పాయింట్‌కు చేరుకునేందుకు దాదాపు 125 రోజుల వరకు పడుతుందని సోమ్‌నాథ్ తెలిపారు. మరో వైపు ప్రగ్యాన్ రోవర్ మామూలోడు కాదు.. సెకన్‌కు సెంటీమీటర్ మాత్రమే నడుస్తున్నాడు.. బుజ్జిగాడు చాలా కంటెంట్ ఉన్నోడు.. ఆరు చక్రాలతో చంద్రుడి శిఖరంపై ఠీవిగా నిలబడి దిక్కులు చూస్తూ.. ఫోటోలు తీస్తూ.. రకరకాల అన్వేషణలు చేస్తూ చరిత్ర సృష్టిస్తున్నాడు. అంతేనా ఇప్పటికే ఇస్రో అప్పగించిన రెండు కీలక పనులను కంప్లీట్ చేసి.. నెక్స్ట్ లెవెల్‌కు వెళ్లాడట.. మూడో లక్ష్యాన్ని కూడా ఇన్‌టైమ్‌లో చేయాలని.. ముమ్మరంగా పని చేస్తున్నాడు. సెకన్ కూడా గ్యాప్ లేకుండా.. రెస్ట్ తీసుకోకుండా.. అలుపు సొలుపు తెలియకుండా.. ఎవ్వెరీ సెకండ్ దమ్మున్న చిన్నోడు జాబిలిపై దుమ్ము రేపుతున్నాడంట.. ముఖ్యంగా శివశక్తి పాయింట్ దగ్గరే రోవర్ రఫ్ఫాడిస్తున్నాడట..రోవర్ మూన్‌వాక్ ను ఇస్రో ఎప్పటికప్పుడు షేర్ చేస్తోంది.. చంద్రుడి తలపై రోవర్ చక్రాల గుర్తులు గుండెలు ఉప్పొంగేలా చేస్తున్నాయి. అంతేనా..జాబిల్లి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా అడుగుపెట్టిన రోవర్.. చెప్పిన పని చెప్పినట్లు చేస్తోందట.. జాబిల్లిపై భారత సంతకం చేస్తూ పరుగులు పెడుతోంది. పరిశోధనల్లో భాగంగా ప్రగ్యాన్ రోవర్ తీసే ఫోటోలు, వీడియోలను ఇస్రో ఎప్పటికప్పుడు విశ్లేషిస్తోంది.. ఎంతో సమాచారం ఉంటోందని కూడా చెబుతోంది.. ల్యాండర్ లెగ్ ర్యాంప్ మీదుగా జారుకుంటూ కిందికి దిగింది. కొంతదూరం ప్రయాణించిన తరువాత తనను తాను ఎడమవైపునకు టర్న్ తీసుకోవడం ఇందులో కనిపిస్తుంది. మూడు లక్షలా 84 వేల కిలోమీటర్లు ప్రయాణించి కూడా.. ఇంత యాక్టివ్‌గా పని చేస్తూ.. ప్రపంచాన్నే అబ్బురపరుస్తోంది ఈ చిట్టి ప్రగ్యాన్ రోవర్.. ఇంకా కొద్దిరోజులు ఇదే పనిమీద బిజీగా ఉండే రోవర్ ప్రతిభా పాటవాలు అనంతం..తాజాగా రోవర్‌కు సంబంధించిన మరో కొత్త వీడియోను ట్విటర్‌లో షేర్ చేసింది ఇస్రో. ఇందులో ల్యాండర్ నుంచి బయటకు వచ్చిన తర్వాత జాబిల్లి ఉపరితలంపై రోవర్ చక్కర్లు కొడుతోంది. ల్యాండర్ లెగ్ ర్యాంప్ మీదుగా జారుకుంటూ కిందికి దిగింది. కొంతదూరం పాటు ప్రయాణించిన తరువాత తనను తాను ఎడమవైపునకు టర్న్ తీసుకోవడం ఇందులో కనిపిస్తుంది. ఇందులో చంద్రుడి ఉపరితలంపై తిరుగుతున్న ప్రజ్ఞాన్ రోవర్ చక్రాల గుర్తులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. "చంద్రుడి రహస్యాలను తెలుసుకునేందుకు ప్రజ్ఞాన్ రోవర్.. శివశక్తి పాయింట్ వద్ద చక్కర్లు కొడుతోంది" అని ఇస్రో రాసుకొచ్చింది.భారత కాలమానం ప్రకారం ఆగస్ట్ 23 సాయంత్రం 6.04 గంటలకు చంద్రయాన్ 3 లో భాగమైన విక్రం ల్యాండర్ చంద్రుడి ఉపరితలంపై దిగింది. ఆ తరువాత, ల్యాండింగ్ సమయంలో రేగిన దుమ్ము, దూళి సెటిల్ అయిన తరువాత, దాదాపు మూడు గంటల అనంతరం, భారత కాలమానం ప్రకారం రాత్రి 9.04 గంటలకు రోవర్ సైడ్ ప్యానెల్ నుంచి ఒక ర్యాంప్ చంద్రుడి మీదకు జారింది. దానిపైనుంచి ప్రజ్ఞాన్ రోవర్ నెమ్మదిగా చంద్రుడి ఉపరితలంపై అడుగుపెట్టింది. ఆ తరువాత తనలోని పేలోడ్స్ అన్నింటిని సిద్ధం చేసుకున్న ప్రజ్ఞాన్ రోవర్.. క్రమంగా తన ప్రయాణాన్ని ప్రారంభించింది. చంద్రయాన్ 3 ల్యాండర్ దిగిన ప్రదేశాన్ని శివ శక్తి పాయింట్ గా ప్రధాని మోదీ నామకరణం చేసిన విషయం తెలిసిందే.శివ శక్తి పాయింట్ వద్ద ప్రజ్ఞాన్ రోవర్ దాదాపు 8 మీటర్ల దూరం నెమ్మదిగా ప్రయాణం సాగించింది. మార్గ మధ్యంలో చంద్రుడి ఉపరితలాన్ని పరిశీలిస్తూ, విశ్లేషిస్తూ ప్రయాణం సాగించింది. ఈ వీడియోను ఇస్రో ట్విటర్ లో షేర్ చేసింది. "చంద్రుడి దక్షిణ ధ్రువంలో దాగిన రహస్యాలను అన్వేషిస్తూ శివశక్తి పాయింట్ చుట్టూ తిరుగుతున్న ప్రజ్ఞాన్ రోవర్" అనే కామెంట్ ను కూడా జత చేసింది.చంద్రయాన్ 3 కి సంబంధించిన మూడు లక్ష్యాలలో ఇప్పటివరకు రెండు లక్ష్యాలు నెరవేరాయని ఇస్రో ప్రకటించింది. చంద్రుడి ఉపరితలంపై సురక్షితంగా ల్యాండ్ కావడమనే తొలి లక్ష్యం కాగా, చంద్రుడి ఉపరితలంపైకి రోవర్ సురక్షితంగా దిగి, ఆ నేలపై తిరగాలన్నది రెండో లక్ష్యం అని వివరించింది. చంద్రుడి ఉపరితలాన్ని, వాతావరణాన్ని, ప్రకంపనాలను, కెమికల్ కాంపొజిషన్ ను శాస్త్రీయంగా విశ్లేషించ డమనే మూడో లక్ష్యం దిశగా ప్రజ్ఞాన్ రోవర్ సాగుతోందని వివరించింది.

## ఉరుకుంద స్వామి ఆలయంలో భక్తుల సందడి



**కౌతాళం - ప్రభాత సూర్యుడు :** ఉరుకుంద లో వెలసిన (ఊరుకుంద) ప్రముఖ పుణ్య క్షేత్రము శ్రీ శ్రీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రం రెండవ శ్రావణ మాస సోమ వారం విశేష దినోత్సవం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కోరిన వారికి కోరికలు నెరవేర్చే కొలిచే కొంగు బంగారం ఈరన్న స్వామి. భక్తుల పాలిట కోరిన కోర్కెలు తీర్చే కల్ప వృక్షం స్వామి వారి విశేష దినోత్సవన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారి మూల విరాట్ ను పూలు వెండి ఆభరణాలు తో అలంకరించారు. అవినేటి మండపంలో స్వామి వారికి పంచామృత అభిషేకలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామి వారికి మహా నైవేద్యాన్ని సమర్పించారు. స్వామి వారి దర్శనం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అధికారులు భక్తులకు అన్ని వసతులు కల్పించరు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది పగడ్బందీగా విధి నిర్వహణలు నిర్వహించారు.

## కేసీఆర్ విజయానికి...

# పంచాయితీల్లో ఏకగ్రీవ తీర్మానాలు

(మొదటి పేజీ తరువాయి)

నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండగా.. రాబోయే ఎన్నికల్లో గజ్వేల్ తోపాటు.. కామారెడ్డి నియోజకవర్గం నుంచి కూడా పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో తమ పంచాయతీ పరిధిలోని ప్రజలు మొత్తం కేసీఆర్‌కు ఓటు వేస్తామని మాచారెడ్డి మండలంలోని 8, పాల్వంచ మండలంలో ఓ పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేశాయి. ఎంపీపీ లోయపల్లి నర్సింగ్?రావు, జెడ్పీటీసీ మినుకూరి రాంరెడ్డి ఆధ్వ ర్యంలో మాచారెడ్డి మండలంలోని ఎల్లంపేట, అంకిరెడ్డిపల్లి తండా, వెనుక తండా, నడిమితండా, నెమ్లిగుట్ట తండా, బొడిగుట్ట తండా, మైసమ్మ చెరువు తండా, రాజ్?ఖాన్?పేట, పాల్వంచ మండలంలోని మంథని దేవునిపల్లి పంచాయతీ కేసీ ఆర్‌కు ఏకగ్రవంగా ఓటు వేసేలా తీర్మానాలు చేశాయి. ఇందులో భాగంగా ఆయా పంచాయతీల్లో ర్యాలీలు నిర్వహించి కేసీఆర్ ఫొటోకు క్షీరాభిషేకాలు చేశారు. తరువాత పంచాయతీ లెటర్?హెడ్?పై సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నట్లు రాసి సర్పంచులు, ఉప సర్పంచులు సంతకాలు చేశారు. ఎంపీపీ లోయపల్లి నర్సింగ్?రావు, జెడ్పీటీసీ మినుకూరి రాంరెడ్డి మాట్లాడుతూ.. దేశానికే ఆదర్శంగా తెలంగాణ అభివృద్ధి చెందుతోందన్నారు. కేసీఆర్ నేతృత్వంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. కామారెడ్డి అభివృద్ధికి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ కట్టుబడి ఉందన్నారు. రింగురోడ్డు నిర్మాణంతో కామారెడ్డి అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇటీవల కామారెడ్డికి రింగ్ రోడ్డు నిర్మిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. కార్యక్రమంలో బీఆర్ఎస్? లీడర్లు పాల్గొన్నారు. కాగా, సిద్దిపేట రూరల్? మండలం రాంపూర్‌లో కూడా బీఆర్? ఎస్‌కు ఓట్లు వేస్తామని అక్కడి గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. 9 పంచాయతీల్లో కేసీఆర్‌కు ఓటు వేస్తామని బీఆర్ఎస్ నేతలు తీర్మాణం చేయడంపై కాంగ్రెస్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ చేసే తీర్మానాన్ని ప్రజా తీర్మానంగా ఎలా చూపుతారని కాంగ్రెస్ ?మాచారెడ్డి మండల అధ్యక్షుడు గణేశ్ ?నాయక్? ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఎవరికి నచ్చిన పార్టీలతో వారు ముందుకెళ్తారన్నారు. బీఆర్ఎస్ చేసిన తీర్మానాలకు ఎటువంటి విలువ లేదన్నారు. గ్రామం మొత్తం బీఆర్ఎస్?కు ఏకగ్రీవంగా మద్దతు ఇస్తోందని తీర్మానించడం కరెక్ట్ ?కాదన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేస్తూ, భూములను అమ్మకుంటున్న బీఆర్ఎస్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఓడిపోతారనే కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీచేస్తున్నారని విమర్శించారు.

# క్రమశిక్షణ..అంకితభావంతో పని చేయండి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ నేడు జరిగిన 8వ రోజ్గార్ మేళాతో కలుపుకుని మొత్తం ఇప్పటివరకు 5లక్షల 50వేలకు పైగా మంది యువతకు ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు అపాయింట్మెంట్ లెటర్లు అందజేశాం. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న రోజ్గార్ మేళాలో భాగంగా ఇవాళ అపాయింట్మెంట్ లెటర్లు అందుకుంటున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు. మీ తల్లిదండ్రులకు కూడా మన:పూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొన్న పంద్రాగస్టు సందర్భంగా ఎర్రకోట నుంచి దేశానికి దిశా నిర్దేశం చేస్తూ.. వెయ్యి-1200 ఏండ్ల క్రితం నుంచే మన దేశంపై దాడులు జరిగాయి. ఎన్నో కుట్రలు జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. అయినా.. మన సంస్కృతి, సంప్రదాయాలు, మన కళలు ఇప్పటికీ అలాగే నిలిచి ఉన్నాయన్నారు. ఎందరు ఎన్ని ప్రయత్నాలు చేసినా.. దేశ సమగ్రత చెక్కుచెదరలేదన్నారు. భారతీయుల్లో ఉన్నటువంటి జాతీయ భావన, యువతలో ఉన్నటువంటి దేశం కోసం, మన గడ్డ సమగ్రతను కాపాడేందుకు ఏదైనా చేయాలన్న సంకల్పమే కారణం. దేశ సేవలో మీరు భాగస్వామ్యులు కాబోతున్నారు. దేశ సమగ్రతను దేశ రక్షణకు మీరు అంకితం కాబోతున్నారు నేటి నుంచి మీరు అంకితభావంతో పని చేస్తూ దేశ సేవలో నిమగ్నమౌతారు. ఈ క్రమంలో మీరు ఓ డిసిప్లైన్ మోడ్ లో ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్ద బడతారు అని నమ్ముతున్నాను. దేశం ఈ రోజు శాస్త్ర సాంకేతిక రంగాల్లో అమెరికా తో పాటు గౌరవాన్ని పొందుతున్నాం దానికి ఉదాహరణ మొన్న చంద్రాయన్ పై అడుగు పెట్టడమే అన్నారు. అందుకే మీలాంటి యువతకు సాధికారత కల్పించడం ద్వారా నాటి వైభవాన్ని పున:ప్రతిష్టించుకునేందుకు మోదీజీ సంకల్పించారు. మన దేశానికి.. స్పెషల్ అడ్వాంటేజ్ అయిన యువత సామర్థ్యాన్ని దేశం కోసం సద్వినియోగం చేసుకోవాలనేది మోదీ ఆలోచన. ఇందుకోసం అవసరమైన నైపుణ్యాన్ని కల్పించడంతోపాటు వారికి సరైన అవకాశాలు కల్పించడం మోదీ ఆలోచన. దానికి తగ్గట్లుగానే 9 ఏళ్లుగా.. ఒక్కొక్కటిగా వ్యవస్థలో మార్పులు తీసుకొస్తున్నాం.. వచ్చే 25 ఏళ్ల కాలం 'అమృత కాలం'. భారతదేశ చరిత్రలో ఇది అత్యంత కీలకమైన సమయం.ఈ సమయంలో.. మనలోని బానిస ఆలోచనలను తొలగించుకుని కేవలం జాతీయవాద భావనను మదిలో నింపుకుని యువత ముందడుగేయాలి.

కేంద్రం యువతకు ఓవైపు ఉపాధి అవకాశాలు కల్పిస్తూనే.. మరోవైపు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా నైపుణ్యాన్ని అందిస్తూ.. ఉద్యోగాలకోసం వేచి చూసే పరిస్థితినుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థితికి యువతను ప్రోత్సహిస్తున్నారు మన మోదీ. 22 అక్టోబర్ 2022 నాడు దేశ యువతకు దీపావళి కానుకగా 'రోజ్ గార్ మేళా'ను ప్రధానమంత్రి ప్రారంభించారు. ప్రతి నెల 50నుంచి 70వేల మంది చొప్పున యువతకు అపాయింట్మెట్లు అందజేస్తూ ఈ మేళాను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తోంది. ఇది 8వ రోజ్గార్ మేళా, ఇవాళ్టి కార్యక్రమంతో కలుపుకుని మొత్తంగా 5.5 లక్షలకు పైగా మందికి అపాయింట్మెంట్ లెటర్లు అందించామన్నారు. మిగిలిన లక్ష్యాన్ని కూడా నిర్దేశిత సమయంలో చేరుకుంటాం. గతంలో ఉద్యోగాలంటే రికమండేషన్ ఉంటేనే వచ్చేది.. కానీ ఇవాళ రికమండేషన్ అవసరం లేకుండా.. టాలెంట్ ఉంటే ఉద్యోగం మీదే అన్నట్లుగా ఉంది పరిస్థితి. సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి అధునాతన సాంకేతికను విద్యావిధానంలోకి తీసుకొచ్చింది. అదే సమయంలో నెప్-2020 ద్వారా విద్యావిధానంలో నైతికతకు, సృజనాత్మకతకు పెద్దపీట వేసిందని అన్నారు. ఇలా ఈ తొమ్మిదేళ్లలో చాలా మార్పులు వచ్చాయి. వచ్చే 25 ఏళ్ల అమృతకాలంలో.. మీరు మరింత శ్రమించి పనిచేస్తే.. భారతదేశాన్ని మళ్లీ 'విశ్వగురు'గా పనిచేయడం మరింత సులువు అవుతుంది. ఈ దిశగా మీ సహకారాన్ని ఆశిస్తూ. మరోసారి మీకు, మీ కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు.

# ఇల్లందు కోసం 35 మంది దరఖాస్తులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఎన్నికలను అతిపెద్ద సవాల్ గా తీసుకున్న తెలంగాణ కాంగ్రెస్... రేసు గుర్రాలపై ఫోకస్ పెట్టింది. ఆశావాహుల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. 119 నియోజకవర్గాల నుంచి వెయ్యి మందికిపైగా అప్లికేషన్స్ పెట్టుకున్నారు. ఇప్పటికే ఆయా దరఖాస్తులను పరిశీలించే పనిలో ఉంది కాంగ్రెస్ నాయకత్వం. అయితే భారీగా దరఖాస్తులు రావటంతో... అంతిమంగా టికెట్ ఎవరికి రాబోతుందనేది ఉత్కంఠగా మారింది.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం భారీగా దరఖాస్తులు చేసుకున్నారు నేతలు. అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. వెయికి పైగా అప్లికేషన్స్ రావటంతో... టికెట్లకు భారీగా డిమాండ్ ఏర్పడినట్లు అయింది. ఇందులో చూస్తే కొందరు సీనియర్ నేతలు దరఖాస్తులు చేసుకోకుండా... తమ వారసులతో చేయించారు. పలువురు ముఖ్య నేతలు ఇతర నియోజకవర్గాల నుంచి టికెట్లు ఆశిస్తున్న పరిస్థితి ఉంది. ఇదిలా ఉంటే కొందరు నేతలకు హ్యాండించేలా కనిపిస్తోంది. ఫలితంగా పార్టీ తరపున టికెట్ ఎవరికి దక్కుతుందనేది సర్వత్రా ఉత్కంఠగా మారింది. 50 -70కి పైగా నియోజకవర్గాల్లో పెద్దగా ఇబ్బందులు లేనప్పటికీ... మిగతా స్థానాల్లో తీవ్రమైన పోటీ ఉంది. కొన్ని జిల్లాల్లోని నియోజకవర్గాల్లో చూస్తే... ఒక్క టికెట్ కోసం ముగ్గురు నుంచి నలుగురు నేతలు పోటీ పడుతున్నారు. రిజర్వుడు నియోజకవర్గాలకు భారీగా పోటీ నెలకొంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఇల్లందులో చూస్తే...36 అప్లికేషన్స్ రావటం ఆసక్తికరంగా మారింది. పరిశీలన ప్రక్రియను త్వరితగతిన ముగించి... వచ్చేనెల రెండో వారంలో అభ్యర్థులను ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎక్కువగా పోటీ ఉండే నియోజకవర్గాల అభ్యర్థులను చివరి వరకు ఆపే అవకాశాలు ఉన్నట్లు గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయికొన్ని నియోజకవర్గాలను చూస్తే? బాన్సువాడలో అత్యధికంగా 11 మంది దరఖాస్తు చేస్తున్నారు. జుక్కల్ టికెట్ కోసం నలుగురు అప్లికేషన్ పెట్టారు. ములుగు టికెట్ కోసం సీతక్క. పినపాక టికెట్ కోసం సీతక్క కుమారుడు సూర్యం దరఖాస్తు చేసుకున్నారు. నాగార్జునసాగర్ టిక్కెట్ కోసం జానారెడ్డి ఇద్దరు కుమారులు రఘువీర్‌రెడ్డి, జైవీర్ రెడ్డి దరఖాస్తు చెయ్యగా.. మిర్యాలగూడ టికెట్ కోసం పెద్దకుమారుడు రఘువీర్‌రెడ్డి మరో దరఖాస్తు చేశారు. ముషీరాబాద్ టికెట్ కోసం అంజన్‌కుమార్ యాదవ్, కుమారుడు అనిల్‌కుమార్ యాదవ్ దరఖాస్తు చేశారు. ఎల్బీనగర్ నుంచి మధుయాష్కీగౌడ్ అప్లికేషన్ పెట్టారు. కోదాడ, హుజూరాబాద్ నుంచి సినీ నిర్మాత అప్పిరెడ్డి దరఖాస్తు చేశారు. ఇదే స్థానాలను కోరుతూ ఎంపీ ఉత్తమ్?కుమార్? రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అర్జీలు పెట్టుకున్నారు. కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించి కేసీఆర్? సోదరుడు రంగారావు కుమార్తె రమ్యారావు, ఆమె కుమారుడు రితేష్‌రావు దరఖాస్తు చేశారు. మునుగోడు టికెట్ కోసం కృష్ణారెడ్డి, పున్నా కైలాస్ నేత అప్లికేషన్ పెట్టారు. జనగామ టికెట్ కోసం పొన్నాల, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పోటీ పడుతున్నారు. వరంగల్ పశ్చిమ టికెట్ కోసం రాజేందర్ రెడ్డితో పాటు జంగా రాఘవరెడ్డి కూడా ఆశిస్తున్నారు.

మొత్తం ఎపిసోడ్ లో కొడంగల్, మంథని నియోజకవర్గాల నుంచి మాత్రం ఒక్కొక్కటి చొప్పున దరఖాస్తులు అందాయి. ఆయా స్థానాల నుంచి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీదర్ బాబు బరిలో ఉండనున్నారు. వీరికి టికెట్ ఖరారైనట్లే చెప్పొచ్చు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీచేసేందుకు ఎన్నారైలు చాలా మంది ఆసక్తి కనబరిచారు. ఇదిలా ఉంటే.. పార్టీలోని సీనియర్ నేతలైన జానారెడ్డి, వీహెచ్, గీతారెడ్డి, రేణుకా చౌదరితో పాటు కొందరు నేతలు దరఖాస్తు చేసుకోలేదు. జానారెడ్డి కుమారులు బరిలో ఉండేందుకు సిద్ధమవుతున్నారు. వీరిలో చాలా మంది నేతలు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇంట్రెస్ట్ చూపుతున్నారని తెలుస్తోంది.మొత్తంగా అసెంబ్లీ ఎన్నికల వేళ? కాంగ్రెస్ పార్టీ టికెట్ వ్యవహారంలో ఎలాంటి ట్విస్ట్ లు చోటు చేసుకుంటాయనేది చూడాలి. ఇక ఇతర పార్టీల నుంచి వచ్చే నేతలకు చివర్లో టికెట్లు ఇచ్చే అవకాశం ఉంటుందా..? లేక వచ్చిన దరఖాస్తులను మాత్రమే పరిగణనలోకి తీసుకొని ముందుకెళ్తారా అనేది ప్రశ్నగానే ఉంది..!

# ఎస్సై రాజేంద్రన్ మాములోడు కాదు


**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

సైబరాబాద్ సైబర్‌క్రైమ్ ఠాణాలో పనిచేస్తున్న ఎస్సై రాజేంద్ర అరెస్ట్ రిపోర్ట్‌లో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎస్సై రాజేంద్ర నుండి 1.7 కేజీల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. మేధాక్వాలోన్ అనే డ్రగ్స్ ను రెండు ప్యాకెట్లలో పెట్టుకున్న అమ్మేందుక ప్రయత్నించగా వాటిని సీజ్ చేశారు పోలీసులు. ఒక ప్యాకెట్ లో 980 గ్రాములు, మరో ప్యాకెట్ లో 770 గ్రాముల డ్రగ్స్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. తనకు ఒక నైజీరియన్ డ్రగ్స్ ప్యాకెట్ లు ఇచ్చినట్టు ఒప్పుకున్న ఎస్సై రాజేంద్ర .. ఒక సైబర్ క్రైం కేస్ నిమిత్తం ముంబై కి వెళ్లినప్పుడు.. ముంబై లోని ఖాందేశ్వర్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో నిందితుడు నైజీరియన్ పట్టుకున్నారు.అక్కడి నుండి ట్రాన్సిట్ వారెంట్ మీద హైదరాబాద్ లు నైజీరియన్ ను తరలిస్తున్న క్రమంలో నైజీరియన్ తో కలిసి ప్లాన్ చేశాడు ఎస్సై రాజేంద్ర. తాను డ్రగ్స్ ప్యాకెట్లు అమ్ముతానని ప్యాకెట్లు తెచ్చుకున్న రాజేంద్ర.. చిత్రపురి కాలనీ కమాన్ వద్ద ఈ నెల 25 న డ్రగ్స్ ను బ్యాగ్ లో పెట్టుకుని బైక్ పై వెళ్లాడు. అయితే.. అప్పటికే అక్కడికి చేరుకున్న పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశాడు రాజేంద్రన్. దీంతో.. ఎస్సై రాజేంద్ర ను చేజ్ చేసి పోలీసులు పట్టుకున్నారు. రాజేంద్ర నుండి 50 లక్షలు విలువ చేసే సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు రిపోర్టులో పేర్కొన్నారు.అయితే.. రాష్ట్రంలో డ్రగ్స్ అణిచివేతకు ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో (టీన్యాబ్) నిఘాను పటిష్టం చేస్తూ డ్రగ్ విక్రేతల జాడను గుర్తిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి డ్రగ్స్ రాకుండా కట్టడి చేయడంతో పాటు స్థానికంగా డ్రగ్స్ విక్రయాలు చేసే వారిపై, వినియోగించే వారిపై కూడా ఫోకస్ పెట్టారు. తాజాగా.. సైబరాబాద్ సైబర్‌క్రైమ్ ఠాణాలో పనిచేస్తున్న ఎస్సై రాజేంద్ర డ్రగ్స్ దందా చేస్తున్నట్లు గుర్తించిన టీన్యాబ్ అరెస్టు చేసింది.

## కబ్జా నిరూపిస్తే ప్రాన త్యాగానికి సిద్ధం

**చేర్యాల- ప్రభాత సూర్యుడు:** చేర్యాలలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేసారు. ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్య పల్లా రాజేశ్వర్ రెడ్డి డబ్బు సంచులతో స్థానిక నాయకులను ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి చేష్టలు ముఖ్యమంత్రి సంకల్పానికి విరుద్ధం. వేరే పార్టీల నుండి వచ్చిన ఎమ్మెల్యేలను కుక్కలతో పోల్చిన పల్లా రాజేశ్వర్ రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలని అన్నారు. జనగామ నియోజకవర్గం అభివృద్ధి చెందలేదని చెప్పడం ముఖ్యమంత్రి కేసిఆర్ పరిపాలన దక్షతను కించపరిచినట్లే. నియోజకవర్గం మీద,స్థానిక నాయకుల మీద సోయి లేని నువ్వు నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తవా. రెండు సార్లు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో నా స్వంత ఖర్చులతో భోజనాలు పెట్టి నిన్ను గెలిపించిన,కానీ 70కోట్ల ఖర్చు పెట్టిన అని చెప్పడం సిగ్గు చేటని అన్నారు. ఖర్ధార్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,నీ డబ్బు రాజకీయాలకు ప్రజలే బుద్ధి చెప్తరు. ప్రతిపక్షాలకు సవాల్ విసురుతున్న, ముత్తిరెడ్డి నియోజకవర్గంలో ఎక్కడ కబ్జా చేసిండో నిరూపిస్తే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని అన్నారు.

## బిఆర్ఎస్ లోకి భారీగా చేరికలు



**పర్వతగిరి- ప్రభాత సూర్యుడు:** పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ ఎస్ లోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. కాంగ్రెస్‌కు చెందిన పలువురు నాయకులు బిఆర్ ఎస్ లో చేరుతున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేతృత్వంలో వారంతా పని చేస్తూ, వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పని చేస్తామని ప్రతిన బూనుతున్నారు. తాజాగా, పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర మండలం కొరిపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు డోనాల కరుణాకర్, ఎర్ర నర్సయ్యలతోపాటు, తొర్రూరు మండలం పెద మంగ్యా తండా లో వార్డ్ మెంబెర్ జాటోత్ దేవా, జాటోత్ జితేందర్, జాటోత్ నిమ్మ, జాటోత్ నారాయణ, జాటోత్ హేమని, జాటోత్ నంద లు కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి, బిఆర్ ఎస్ పార్టీ లో చేరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి స్వగ్రామం వరంగల్ జిల్లా పర్వతగిరిలో జరిగిన ఓ కార్యక్రమంలో వాళ్ళంతా మంత్రి నాయకత్వంలో పని చేస్తామని ప్రతిన బూనారు. వారికి గులాబీ కండువాలు కప్పి బిఆర్ ఎస్ పార్టీలోకి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆహ్వానించారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

**భద్రాద్రి- ప్రభాత సూర్యుడు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట లో కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం. కేసీఆర్ పాలనతో తెలంగాణ రాష్ట్రం భ్రష్టుపట్టి పోయింది. ఏ ఒక్క రంగంలో కేసీఆర్ విజయం సాధించలేదు. చేతిలో బెల్లం ముక్క పెట్టిన చందంగా దళిత బంధు పథకం చేశారు. పోడు పుస్తకాల్లో కనీసం సరిహద్దులు ఇవ్వలేదు. సర్వే నెంబర్ లేదు. మొక్కుబడికి మాత్రమే ఇచ్చారని అన్నారు. ఎన్టీఆర్ రామారావు అంతటోడికే ఒకసారి మాత్రమే అధికారం ఇచ్చారు ప్రజలు. వామ పక్ష పార్టీలను మునుగోడు లో వాడుకొని వదిలేసిన ఘనుడు కేసీఆర్ అని చెప్పక తప్పదు. బీఆర్ఎస్ పార్టీ టికెట్స్ ఇచ్చిన నాడు కమ్యూనిస్టు ల కు న్యాయం చేయలేదు. భద్రాద్రి జిల్లాలో 5 స్థానాలకు 5 స్థానాలు గెలుస్తాం. జిల్లాలో అభివృద్ధి చేసిన నాయకుడు తుమ్మల. అటువంటి తుమ్మల కాంగ్రెస్ పార్టీ లోకి వస్తే జిల్లా అధ్యక్షుడుగా నేనే ఆహ్వానం పలుకుతానని అన్నారు. పొంగులేటి పై గతంలో తాటి వెంకటేశ్వర్లు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నానని అయనఅన్నారు.

## అంబర్ పేటలో కాంగ్రెస్ మహిళల ర్యాలీ

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :**

అంబర్ పేట లో పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని మోత రోహిత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలతో నిరసన ర్యాలీ నిర్వహించారు.. ఈ ర్యాలీ కి అనుమతి లేదని పోలసులు వారిని అడ్డుకొగ పోలీసులకు కాంగ్రెస్ నాయకులకు వాగ్వివాదనీతో జరిగడంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రతి ఒక్క అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం లు మంజూరు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బ్రేయిన్ స్ట్రోక్ తో యువకుడి మృతి

**మంచిర్యాల- ప్రభాత సూర్యుడు:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కీర్తి అంజి(25) అనే యువకుడు బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్టేషన్ ఏరియాకి చెందిన కీర్తి అంజి అనే యువకుడు ఏలాంటి పని చేయకుండా, నిత్యం మద్యం సేవిస్తూ ఉండేవాడు. నిత్యం తాగి వచ్చి గొడవ చేస్తుండటతో విసుగు చెందిన సోమవారం అంజి పై బెల్లంపల్లి టూ టౌన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అంజిని పోలీస్ స్టేషన్కు తరలించారు. పోలీస్ స్టేషన్లో కూర్చున్న అంజికి అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో గమనించిన సిబ్బంది వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అంజి మృతదేహాన్ని డీసీపీ సుదీర్ రాంనాథ్,ఏసీపీ సదయ్య పరిశీలించారు.

## జీహెచ్ఎంసి కార్మికురాలు మృతి

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** హైదరాబాద్ నగరంలో సోమవారం ఉదయమే విషాద ఘటన చోటుచేసుకుంది. నారాయణ గూడ పోలీసు పరిధిలోని రామ్ కోట్ లో రోడ్లు ఊడుస్తున్న మహిళ సునీత ను ఒక ప్రైవేటు మెడికల్ కాలేజీ బస్సు ఢీకొంది. ఘటన అమె అక్కడికక్కడే మృతి చెందింది. బస్సు రోడ్డు పక్కనున్న చెట్టును బలంగా ఢీకొని ఆగిపోయింది. ఘటనలో బస్సులోని నలుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ లోని అయాన్ మెడికల్ కాలేజీకి చెందిన బస్సు అదుపు తప్పడంతో ప్రమాదం జరిగింది. ప్రమాదం నేపథ్యంలో అక్కడ భారీ ట్రాఫక్ జాం ఏర్పడింది. బస్యసు డ్రైవర్ మహమ్మద గౌస్ పై పోలీసులు కేసు నమోదు చేసారు.

# నోటరీ భూముల క్రమబద్ధీకరణకు అక్టోబర్ 31 వరకు గడువు

### కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

**జగిత్యాల - ప్రభాత సూర్యుడు**



గతంలో రిజిస్ట్రేషన్ చేసుకోకుండా కేవలం నోటరీ ద్వారా కొనుగోలు చేసిన పట్టణ ప్రాంత వ్యవసాయేతర భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 84 తేదీ26.07.2023 ద్వారా వెసులుబాటు కల్పించినందున అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచించారు. నగరపాలక సంస్థ, మున్సిపాలిటీల పరిధిలో నోటరీ భూములు కలిగి ఉన్న వారు మీ–సేవ ద్వారా అక్టోబర్ 31 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన జీ.వో 84 ను అనుసరిస్తూ,125 గజాల లోపు స్థలం కలిగి ఉన్న వారి నోటరీ ప్లాట్లను ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా రెగ్యులరైజెషన్ చేయడం జరుగుతుందని, 125 గజాలు దాటిన వాటికి ప్రస్తుత సబ్ రిజిస్ట్రార్ మార్కెట్ వ్యాల్యూ ప్రకారం స్టాంప్ డ్యూటీ, రూ. 5 పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని కలెక్టర్ వివరించారు. మీ–సేవ ద్వారా దరఖాస్తు చేసే సమయంలో నోటరీ డాక్యుమెంట్ తో పాటు ఆ భూమికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్లు, ఆస్తి పన్ను, కరెంటు బిల్లు, నీటి పన్ను చెల్లించిన రసీదులు, ఇతర ఆధారాలు ఉంటే వాటిని జత చేయాలని సూచించారు. నోటరీ భూముల క్రమబద్ధీకరణ వల్ల పూర్తి యాజమాన్య హక్కులు లభిస్తాయని, సులభంగా క్రయవిక్రయాలు జరుపుకోవచ్చని, బ్యాంకు ద్వారా రుణాలు పొందే వెసులుబాటు ఉంటుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటరీ ద్వారా కొనుగోలు చేసిన భూముల క్రమబద్ధీకరణకు అర్హులైన వారందరూ నిర్ణీత గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం సాధ్యం

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల - ప్రభాత సూర్యుడు**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ,కాంగ్రెస్ పార్టీతోనే సామజిక తెలంగాణ సాధ్యమని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని 2వ వార్డులో 50 మంది యువకులు నామం మహేశ్ ఆధ్వర్యంలో 50మంది యువకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం స్థానిక 2వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ లో చేరిన యువకులకు, అలాగే రాయికల్ మండలం ఇటిక్యాలకు చెందిన యువకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రావు, ఎంపిటిసి రాధ ఆదిరెడ్డి, గంగాధర్, లావణ్య ,శ్రీనివాస్ యాదవ్, లక్ష్మణ్ సాగర్ రాజు ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నామం మహేశ్ తన స్నేహితులతో కలిసి కాంగ్రెస్ లోచేరడం అభినందించదగ్గ విషయమన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకు లకు అండగా నిలుస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భరోసానిచ్చారు. జగిత్యాల పట్టణంలో ప్రజలకు నిత్యం తాగునీరు సరఫరా చేసిన ఘనత కాంగ్రెస్ దేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం విద్యార్థులు, నిరుద్యోగ యువత రాజకీయాల కతీతంగా అందరూ ఉద్యమించారని గుర్తు చేశారు. రాష్ట్ర ఏర్పాటుతో అందరికి సమానమైన విద్య అందుతుందని, నిరుద్యోగ యువ కులకు ఉద్యోగ అవకాశాలు మెరుగైతాయని భావిస్తే కేసీఆర్ నిరాశే మిగిల్చారని దుయ్యబట్టారు. అన్ని సంక్షేమ పథకాలకు ఆధారమైన రేషన్ కార్డు ను నాలుగేళ్లుగా జారీ చేయకపోవడంతో అర్హులకు గృహ లక్ష్మి, దళిత బంధు, బీసీ బంధు వంటి సంక్షేమ పథకాలు అందడం లేదని జీవన్ రెడ్డి విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో రేషన్ కార్డులు నిరంతరం జారీ చేశామని అన్నారు. అర్హత ప్రాతిపదికన అన్ని రాజకీయాలకు అతీతంగా అందరికీ ఇళ్లు మంజూరు చేశామని అన్నారు. జగిత్యాలలో ఐదువేల మంది నిరు పేదలకు స్థలం సేకరించి ఇళ్లు మంజూరు చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, సామా జిక న్యాయం కాంగ్రెస్.తోనే సాధ్యమని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500 లకే సిలండర్ అంధించడమే కాకుండా తొమ్మిది రకాల సరుకులను రేషన్ షాపుల ద్వారా అందజే స్తామన్నారు. జగిత్యాలలో ప్రజల సౌకర్యం కోసం తై బజార్ పన్ను రద్దు చేసినట్టుగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా తై బజార్ పన్ను రద్దు చేయిస్తమని జీవన్ రెడ్డి హమీఇచ్చారు. యావర్ రోడ్డును వీలైనంత మేరకు విస్తరించి, ట్రాఫిక్ నియంత్రిం చేందుకు బైపాస్ రోడ్డు వేశామని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం మిషన్ కాంపౌండ్ దగ్గర నుండి 2వ వార్డు వరకు రోడ్డు వేసేందుకు 14 వ ఫైనాన్స్ కింద రూ.16 లక్షలు. మంజూరు చేయిస్తే, కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని రద్దు చేయించారని ఆరోపించారు. జగిత్యాల పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కరించాలని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి దృష్టికి తీసుకెళ్తే. ఎస్సారెస్పీ ప్రాజెక్టు నీటితో జగిత్యాలలో ధర్మ సముద్రం నింపేందుకు అనుమతి ఇవ్వడంతో జగిత్యాల పట్టణ ప్రజలకు నిరంతరంగా నీరు సరఫరా చేశామన్నారు. పదిహేనేళ్ల క్రితమే ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చినామని గుర్తు చేశారు. నాలుగు దశాబ్దాలుగా ఎన్నో ఒడిదుడులు ఎదుర్కొంటూ ఎన్నికల్లో ఓడినా, గెలిచినా ప్రజల్లో ఉంటూ ప్రజా జీవితానికి అంకితమైపోయానని వివరించారు. ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికి ప్రజల తరపున ప్రశ్నించేవారు కావాలని 42 శాసనసభ స్థానాల నుండి పట్టభద్రులు రాజకీయాలకు అతీతంగా తనను ఎమ్మెల్సీగా గెలిపించారని అన్నారు. పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు గిరి నాగభూషణం, బండ శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్రెడ్డి, చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు పుప్పాల అశోక్, దయాల శంకర్, పుప్పాల వినయ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు, లైసెట్టి విజయ్, , కరుణాకర్ పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలపై మంత్రి తలసాని సమీక్ష

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :**

హైదరాబాద్ నగరంలో గణేష్ ఉత్సవాల నిర్వాహణపై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, మేయర్, పలు ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం జరిగింది. కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు సహా పలువురు పాల్గొన్నారు. బాలాపూర్, ఖైరతాబాద్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, సికింద్రాబాద్ వైఎంసీయే గణేష్ ఉత్సవ సమితి లతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు. నగరంలో ఈ ఏడాది గణేష్ ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహించే అంశంపై చర్చ జరిగింది. ఉత్సవ కమిటీల అభిప్రాయాలతో పాటు సలహాలు మంతరి స్వీకరించారు.

## మానవహారంతో ఏఎన్ఎంల నిరసన



**జగిత్యాల - ప్రభాత సూర్యుడు**

వైద్య, ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ లో ఏఎన్ఎంలుగా 16 ఏళ్లుగా ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామని మమ్మల్ని రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలని ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కోరారు. జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ఎదుట జిల్లాలోని సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటియూసి అనుబంద తెలంగాణ ఏఎన్ఎం ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ నాయకత్వంలో జరుగుతున్న సమ్మె సోమవారం13 వ రోజుకు చేరుకోగా ఏఎన్ఎంలు అంబెడ్కర్ చౌరస్తాలో మనవహారంగా ఏర్పడి నోటిఫికేషన్ వద్దు... రెగ్యులరైజ్ ముద్దు అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. దీంతో అంబెడ్కర్ చౌరస్తాలో నాలుగు వైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించిపోయింది. జగిత్యాల టౌన్ ఏఎస్ఐ వేణుగోపాల్ రావు మహిళా సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ఏఎన్ఎం నేతలతో మాట్లాడి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ సందర్భంగా మధురిమ మాట్లాడుతూ ప్రజలతో మమేకమై వైద్య సేవలు అందిస్తున్న మమ్మల్ని రెగ్యులర్ చేయకుండా ఇతర డిపార్ట్మెంట్ లో పనిచేసిన వారిని చేసి మమ్మల్ని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మేము రోడ్డెక్కే పరిస్థితికి ముఖ్యమంత్రి కేసీఆర్ కారణమంటూ దుయ్యబట్టారు. మాకు వేరే అప్షన్ లేదని, కేవలం రెగ్యులరైజ్ మాత్రమేనని , మహిళలం 13 రోజులుగా సమ్మె చేస్తున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం దిగి వచ్చి రెగ్యులర్ చేయాలని మధురిమ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిరజ, పద్మ, ఎలిజబెత్, ఊర్మిల,శిరీష, మేరీ, శారద, శిరీష, సుప్రియ, జయప్రద, ప్రశాంతి, రాజమణి, జమున, స్వరూప, చిలుకమ్మ, సుజాత,గణిత, సరోజ, పుష్ప, సౌజన్య, రమాదేవి, జ్యోతి, రజిత, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తులకు సర్కార్ ఆసరా

**సికింద్రాబాద్ - ప్రభాత సూర్యుడు:** కులవృత్తుల వారు వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా స్థిరపడాలని ప్రభుత్వము లక్ష రూపాయల సహాయం అందించి వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫల్మండి డివిజన్లో 300 మంది లబ్ధిదారులకు బీసీ బందు పథకం ద్వారా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చెక్కులను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రజలు అందరు సంతోషంగా ఉండాలని లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తుందని పద్మారావు గౌడ్ అన్నారు. బీసీ బంద్ పథకము ఒకేసారి పూర్తి కాదని దశలవారీగా లబ్ధిదారులకు చెక్కులను అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా నియోజకవర్గానికి 3,000 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం ఒక్కొక్కరికి మూడు లక్షల రూపాయలు వివిధ దశలలో లబ్ధిదారులకు వస్తాయని పద్మారావు గౌడ్ తెలిపారు. బీసీ బందు పథకము రానివారు నిరుత్సాహ పడవద్దని, దశలవారీగా పథకము అందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో కూడా లేవని ఆయన అన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో కార్పొరేటర్లతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215